


2015 జనవరి 17

## పవర్ హౌస్ తో హోలీ హంస ఆత్మ యొక్క ఆత్మిక సంభాషణ

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను హోలీ హంస ఆత్మను. జ్ఞాన రత్నాలు మరియు ప్రేమ యొక్క ముత్యాలు నా భోజనం. నేను పవర్ హౌస్ తో కనెక్ట్ అయ్యి నిర్భయ శక్తిని స్వయంలో నింపుకుంటున్నాను.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

మాయ చాలా తెలివైనదనే విషయం నాకు తెలుసు. ముఖ్యంగా అమృత వేళ, నన్ను మీనుంచి దూరం చేయడానికి ప్రయత్నిస్తుంది. మాయ అనేక సాకులను ఉపయోగించి నన్ను పరీక్షిస్తుంది. సోమరితనం మరియు అజాగ్రత్త లాంటి భిన్న,భిన్న రూపాలలో మోసం చేయడానికి ప్రయత్నిస్తుంది. ఇప్పుడు మాయ ఎలా వస్తుంది అనే విషయం నాకు అర్థమైంది. అందువలన నేను మాయకు దూరంగా ఉంటాను. బాబా.. మీ సాంగత్యం యొక్క గోల్డెన్ ఛాన్స్ లభించడం వలన నాకు అన్ని లభించాయి.

అత్మలో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

పరిశీలించే శక్తితో నీ జీవన యాత్ర తేలికగా తయారవుతుంది. మాయ నీ నుంచి సహజ యోగీ జీవితాన్ని దూరం చేయకుండా ఉండేలా జాగ్రత్తగా ఉండు. మాయ నీ అమాయకత్వాన్ని మరియు బాబా ద్వారా లభించిన పరిశీలించే శక్తి అనే గిఫ్ట్ ని దొంగిలించకుండా చూసుకో. పరిశీలించే శక్తి పరమాత్ముని గిఫ్ట్. అది నీ యొక్క చత్రఛాయ. మాయ యొక్క పరచాయ పడటంతోటే చత్రి (గొడుగు) తొలగిపోయి కేవలం చాయ మిగులుతుంది. కాని పవర్ హౌస్ ద్వారా లభించిన పరిశీలించే శక్తి ద్వారా దుఖం కలుగదు మరియు మోసము జరుగదు. ఎవరి దగ్గరైతే పరిశీలించే శక్తి ఉందో, వారు ఎలాంటి పరిస్థుతులలోనైన సురక్షితంగా ఉంటారు. పరిశీలించే శక్తి మంచి రీతిగా పని చేస్తుందా,లేదా అని అమృత వేళ సమయంలో చెక్ చేసుకో. దీనితో అమృత వేళను మంచిగా చేసుకుంటే, రోజంతా శక్తిశాలిగా తయారవుతుంది.

### ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

### బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

స్వయాన్ని ఎల్లప్పుడూ విశేష ఆత్మగా భావించి, ప్రతి ఒక్కరిలో విశేషతలను చూస్తావు మరియు వర్ణన చేస్తావు. ఈ కారణంగా నీవు ఎల్లప్పుడూ ఈశ్వరీయ రాయల్టీలో ప్రకాశిస్తూ ఉంటావు మరియు అందరి యొక్క హృదయాలను దివ్యతతో నింపుతావు.

### బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపములో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ ఆత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

### నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. ఈ రోజు నేను మానసికంగా కాని, భౌతికంగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించుకుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? ఈ రోజు నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.